# ఈ పాపం ఎవరిది?

– శైడిశ్రీ

చెంపకేసి ఛెళ్ళున చరిచినట్లనిపించి ఉలిక్కిపడి కళ్ళు తెరిచేను.

గడ్డ కట్టుకుపోయిన నిశ్శబ్దమూ, వల్చటి బెడ్‌లైట్ కాంతీ నాకే సే ఆశ్చర్యంగా చూస్తున్నాయి. నన్ను నే నో సారి పరిశీలనగా చూసుకున్నాను.

నా కెందుకు మెలకు వొచ్చినట్టు?!

మెల్లగా గది తలుపులు తీ °స వరండాలో కొచ్చేను.

అమ్మ మేలుకునే ఉన్నట్లుంది. చివ్వున తలెత్తి చూ °సింది నావేపు.

"ఏరా,హరీ... నిద్రపట్టలేదా?"

ఏం సమాధానమివ్వాలో తోచక ఏదో చెప్పాలనుకుంటున్నంతలో ఓ ఆక్రందన- గుండె కవాటాల్ని బద్దలు కొడుతూ... స్వరపేటికను ఛిద్రం చేస్తూ ఎదురుగా ఉన్న ఇరుకు వాటాలోంచి.

అవును... ఇందాక కూడా అదే ఆక్రందన...

నన్ను నిద్ర నుండి ఏ °సరే °సన ఆక్రందన ఇదే.

ఆమె మళ్ళీ ఆక్రందించిందా?

ఈ రాత్రి కూడా ఆమె అరువులతో రక్త °స క్తమైందా?

అతను మళ్ళీ తా గొచ్చేడా?

ఎదురింట్లో లైటు వెలుతురు బయటికి చిమ్మే కిటికీ మీద వాలేయి చూపులు అప్రయత్నంగా.

రెండు నీడలు.

ఆ నీడల జాడల్లో - పెల్లుబికే వెల్లువని కడవలో పట్టి బంధించాలన్న వెర్రి తాపత్రయం... వ్యర్థ ప్రయత్నమూ ను.

ఆమె గుండెకీ,గొంతుకకీ మధ్య కొట్టుకులాడే మిట్ట మధ్యాహ్నం లాంటి వేదన-ప్రసవ వేదన పడుతోంది.

ఫలితంగా సన్నటి బరువైన మూ లుగు.

"నోర్మూస్తావా,లేదా?" బొంగురు కంఠం- గుర్నాథానిది.

'అతను ఈ రోజు కూడా తా గొచ్చినట్టున్నాడు.' మనసు లోని మాట నాకు తెలీకుండానే బయట కనే సేను.

"తాగితే తాగే డు,మనకెందుకు? నువ్వెళ్ళి పడుకో." అమ్మ ముభావంగా అంది- అలాగే ఉంది.

మావీధిలో ఏ తగాదా జరిగినా, ఎటువంటి సందడి రేగినా ఉచిత సలహా లిచ్చేందుకో... సర్ది చెప్పేందుకో... ఏదైనా ఓ పక్షాన న్యాయం మాట్లాడేందుకో తయారయ్యే అమ్మ ఆ మాట అనడం నాకు వింత అనిపించలేదు. ఆమె అలా ఎందుకు అన్నదో నాకు తెలును.

మౌనంగా నా గదిలో కొచ్చే సేను.

నిద్ర పట్టలేదు.

°సగరెట్ వెలిగిద్దామంటే అమ్మ మేలుకు నే ఉంది. ఆ దృశ్యం గనుక చూ స్తే 'రాత్రిళ్ళు మేలుకుని °సగరెట్లు తగలే °సి అనవసరంగా ఆరోగ్యం చెడగొట్టుకోకు' అని చీవాట్లేస్తుంది.

"అమ్మా!" మళ్ళీ అదే ఆర్తనాదం! అదే కంఠం!!

గుర్నాథం మీద చెప్పలేనంత కోపమొచ్చింది.

'పాపం సుశీల!'

పూర్వజన్మలో ఏ పాపం చేసుకుందో ఈ జన్మలో గుర్నాథం అనే రాక్షసుడికి భార్యగా వచ్చింది.

వాళ్ళు ఆ వాటాలో దిగి ఆర్నెల్లు పైనే అయింది. అప్పట్నుంచే మొదలు ఆ వీథిలో అంతకు మునుపెరుగని అశాంతి.

గుర్నాథం తాలూకాఫీసులో ఎల్డీ °సగా చేస్తున్నాడు. అతనికి సహజంగానే అలవాటుందో,లేక అతనికొచ్చే 'అదనపు ఆదాయం' వల్ల అలవాటయిందో ఖచ్చితంగా చెప్పలేం గానీ,మొత్తంమీద అతను పచ్చి తాగుబోతు! అతను ఇంటికి తాగి రాని రోజంటూ ఉంటే,అది రోజు కాదు. తాగినవాడు తాగినట్లుంటే ఫర్వాలేదు. అతన్నే పరామర్శించేందుకు వెళ్తే... తాగని వాళ్ళ కూ్కడా తాము తాగేమేమో అన్న అనుమానం వచ్చేట్టు ప్రవర్తిస్తాడు... ప్రవర్తించేలా చేస్తాడు. తాగీ తాగీ ఏ అర్ధరాత్రికో ఇంటి. కొచ్చి తలుపు తడ్తాడు. అందుకోసమే కళ్ళలో వత్తులు వేసుకుని ఎదురుచూచే సుశీల తలుపులు వెంటనే తీస్తుంది. "ఏమిటే? ఎంత సేపు తట్టాలి తలుపులు" అనో, "నీకు బాగా ఒళ్ళు కొవ్వెక్కిందే" అనో గుడ్లెర్ర జెయ్యడం, జుట్టు పట్టుకుని గుంజడం... ఎవరైనా చూస్తారేమో అన్నట్టు ఆమె గింజుకోవడమూ మామూ లే. అక్కణ్ణుంచి నీళ్ళు తోడే విషయంలోనో, అన్నం పెట్టే దగ్గరో, పరిచర్యల విషయంలోనో మెల్లగా ఓ చవకబారు కారణం వెదికి పట్టుకుని ఒంట్లో సత్తువ సన్నగిల్లేదాకా ఆ రాత్రికి ఆమెకు కేటాయించిన కన్నీటి కోటాలో ఆఖరి బొట్టు తను కళ్ళ జూచే దాకా తిట్టీ, కొట్టీ నానా రభస చేస్తాడు. కొన్నాళ్ళదాకా అతని అరువులు, గర్జనలే వినిపించేవి... ఇప్పుడు ఆమె బాధాకరమైన అరువులు, కేకలు హృదయ విదారకంగా వినిపిస్తున్నాయి.

భార్యాభర్తల అంతరంగికవిషయాల్లో పరాయివాళ్ళ జోక్యం పనికిరాదని తెలి °సినా... సాటి ఆడదానిగా సుశీల బాధను చూడలేక ఓ రోజు రాత్రి అమ్మవెళ్ళి కలగజేసుకుంది-"ఎందుకయ్యా ఆ ప °సిదా న్నలా హిం °సస్తావు" అని. అందుకు గుర్నాథం లెక్కలేనట్టు' మాభార్యాభర్తల విషయాలు నీ కనవసరం'అన్నాట్ట. అతని మర్యాదలేమికి అమ్మ మనసు చివుక్కుమంది. అతని మాటలో 'ఎ స్కేపిజమ్' కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నా మరో మాట మాట్లాడేందుకు వీలులేకపోలుపోక... అందులోని యథార్థానికి తల వంచి తల వంచుకుని తిరిగి వచ్చింది అమ్మ.

ఆ మర్నాడు ఆ పక్క వాటాలో ఉండే అనసూయమ్మగారు కలగజేసుకుని "ఏమి టీ మురికి జాతర... చుట్టు పక్కల వాళ్ళు నిద్ర పోవాలా వద్దా?" అని కాస్తంత కోపంగానే అడిగింది.

"అద్దె మీ రెంత ఇస్తున్నారో మేమూ అంతే ఇస్తున్నాం" అనే ఓ అసందర్భపు సమాధానం ఇ °సరే డతను.

ఇలా మూ డు నెలలు గడిచేసరికి ఆ వీథిలో ఉండే వాళ్ళందరికీ పగవాడిగా తయారయ్యేడు గుర్నాథం. అతనికి పగవాడిగా కాకుండా ఉంది నే నొక్కణ్ణే.

అతను తాగొచ్చి భార్య చేతకానితనాన్ని ఆసరాగా తీసుకుని ఆమెను పెట్టే చిత్రహింసలకు నా ఒళ్ళు మండిపోయేది.

'ఎందు కామె నలా చిత్రవధ చేస్తావ్' అని అడగాలనిపించేది.

కానీ అలా చే °సినందువల్ల వచ్చే అనర్థాలకు, అపోహలకు భయపడి మిన్న కుండిపోయేను. కానీ ఓ రోజు రాత్రైతే అసలు ఉండబట్టలేక ఆవేశంగా వెళ్ళి తలుపులు తట్టేను.

అతనే తలుపులు తీ సేడు.

అంతవరకూ్కడా మా ఇద్దరి మధ్య ఎలాంటి పలకరింపులూ, పరిచయమూ లేవు. అంతకుమించి వాళ్ళు ఆ ఇంట్లో దిగిన దగ్గర్నుంచి ఏనాడూ ఆ ఇంటి గడప తొక్కలేదు.

ఆ క్షణానఅతనిలో ఒకలాంటి కోపం చూ సేను.

కావాలనే అతను మొహాన్ని వికారంగా చేసుకున్న ట్లని పించింది.

అతని తీక్షమైన చూపుల్లో ఒక లాంటి సంధి భావన.

అతను లోనికి రమ్మని ఆహ్వానించక పోయినా చొరవ చేసి లోని కెళ్ళేను. అతని చూపులు మరింత తీక్షమయ్యేయి.

అతని మీద పీకల వరకు కోపం ఉండడం వల్లనో... అతన్ని కలవడం అదే ప్రథమం కావడం వల్లనో ఓ పట్టాన మాట గొంతు దాటి వచ్చింది కాదు.

అప్పటిదాకా ఓ మూ ల గువ్వపిట్టలా ము డుక్కుని ఉన్న సుశీల నన్ను చూసి అవమా నంతో కూడిన సిగ్గుతో పమిట కొంగు భుజ మ్మీంచి కప్పుకుంటూ కిటికీకి అభిముఖంగా నిలబడి కన్నీళ్ళు తుడుచుకో సాగింది.

అతని మొహంలో మరింత జేగురు వర్ణం! అతని చూపులు క్షణ క్షణానికీ తీవ్రతరమౌతు న్నయ్. ఆ కళ్ళలో ఇదీ అని చెప్పలేని... చెప్పినా ఇలాంటిదీ అని నిర్వచించలేని ఒక తరహా క్రౌర్యం!

"నా పేరు హర్నాథ్." గబుక్కున అనే సే ను ఇహ ఉండబట్టలేక.

"ఇప్పుడెవరు కాదన్నారు!" వెటకారంగా ఉం దతని ధోరణి.



"ఆ ఎదురిల్లు మదే."

"అయితే...?"

నా నాలుక కత్తిరించేసి నట్లయింది.

అతను సిగరెట్ వెలిగించేడు.

'ఇక్కడి కెందు కొచ్చేవ్' అని అడిగితే సమాధానం చెప్పాలని మనసు తొందర పడు తోంది.

ఎందుకంటే... అప్పటి సమయమూ, ఆ సమయంలో ఆ ఇంటి వరి స్థితీ,ఆ భార్యాభర్తల వరి స్థితీ కళ్ళారా చూసేక,ఎప్పుడెప్పుడు బయటపడ్డామా అని మనసు తొందర పెడుతూంది.

అతను ఎంత సేపటికీ ఆ ప్రశ్న అడగలేదు. పొగ మాత్రం గుండెనిండా పీల్చి నా పట్ల, ఆ ఇంట్లో నా ప్రవేశం పట్ల అసమ్మతినీ, అసహ్యాన్నీ సూచిస్తూ పొగని రింగులు రింగులుగా అస్తవ్యస్తంగా ఊదేస్తున్నాడు.

విషయాన్ని ఎలా కదపాలో అర్థం గాక, ఇంకో క్షణం ఆ స్థలంలో నిలబడలేక,ముఖ్యంగా ఆ గది నిండా ఆవరించి ఉన్న సారా వాసన భరించలేక సుశీల గారి వేపు ని స్నేహంగా,సానుభూతిగా చూసి ''వస్తానండీ' అన్నాను.

కనీసం అప్పుడైనా నే నెందుకు వచ్చేనో అడుగుతాడని ఆశించేను. నా ఆశ నిరాశ అయింది. అతని మొహంలో ఉన్న మును పటి భావం మరింత ముదిరినట్టు కనిపించింది. తెరిచే ఉన్న వాకిలి దాటి రెండడుగులు బయటి కే సేనో,లేదో తలుపులు దఢేల్నా మూ సుకున్నాయి. చివుక్కున వెనుదిరిగేను. అవతల బోల్టు వే సే చప్పుడు.

స్థాణువులా అలాగే నిలబడి పోయేను.

"ఏమే... ఎవడు వాడు? ఈ వేళప్పుడు ఎందుకొచ్చే డిక్కడికి? వాణ్ణి చూసి నువ్వు గబగబా పైకి లేచి పైట సర్దుకోవడంలో అర్థం ఏమిటి! వాడికీ,నీకూ సంబంధమేమిటి? ఈ వీధిలో ఇంతమంది మగాళ్ళుండగా వాళ్ళెరికీ రాని రోషం,కలగని కోపం వీ డొక్కడికే ఎందుక్కలిగేయి... చెప్పు... వాడు వెళ్తూ వెళ్తూ నీ వేపు ఓరగా చూడ్డానికి,నువ్వు తల దించుకోడానికి కారణం ఏమిటి? చెప్తావా... చర్మం ఒలిచెయ్యమంటావా?" ఛెళ్...ఛెళ్...ఛెళ్!

ఉమ్మ్మ్మ్... అమ్మా!!

"చెప్పు,ఎన్నాళ్ళుగా జరుగుతోంది ఈ చాటుమాటు వ్యవహారం?"

దబ్!

ఉమ్మ్మ్మ్...

"చెప్పవే..." గర్జన.

నా కాళ్ళు తెగ నరికేసినట్లయి చేష్టలు దక్కి చీకట్లోకి చూడసాగేను. చీకటి రాక్షసాకారంలో వచ్చి నా గుండెని నమిలి మింగేసినంత బాధ. అనుకోని పరిణామానికి... ఆశించని పరితాపానికి నాలుక తడారిపోయింది. అతన్ని నిలువునా చీరెయ్యాలన్నంత కోపం?

"ఏమండీ... ఏమిటి మీ రనేది..." గొంతుక నొక్కిపట్టి అంటోం దామె. ఆ క్షణాన ఆమెలో తిరుగుబాటు చూస్తాననుకున్నాను. ప్చ్. అలాంటిదేం లేదు. "నీ నక్క వినయాలు, కుక్క భయాలు నా దగ్గర కాదే... ఎంతకాలంగా సాగుతోంది ఈ వ్యవహారం? నే నున్నానని తెలి సే ఈ వేళప్పుడు వచ్చేడంటే... నేను ఇంట్లో లేనప్పుడు... ఎన్నిసార్లో... చెప్పవే... చెప్తావా... చావగొట్టమంటావా?" ఆమెను వేపుకు తినడానికి ఇన్నాళ్ళకు చక్కని కారణం దొరికిందన్న పైశాచికానందం అతని గొంతులో గలగల్లాడింది.


ఇంకొక్క క్షణం అక్కడ నిలబడలేకపోయేను. నా తెలివితక్కువతనాన్ని, చేతకానితనాన్ని వేయి నోళ్ళతో తిట్టుకుంటూ నా గదిలో కొచ్చే సేను.


"నిన్నక్కడికి వెళ్ళొద్దురా అంటే విన్నావా?"

ఆ మాట వినేదాకా అమ్మ లోపలి కొచ్చిందని తెలీలేదు.


నూతన యవ్వనం పొందండి!
జీవితములో పోగొట్టుకున్న యవ్వనము, నరముల బలమును తిరిగి పొందుటకు ఇతర చికిత్సలవలన ప్రయోజనము పొందక విసుగు చెందినవారు సంపూర్ణ సుఖము పొందు చున్నారు!
భారత ఆయుర్వేద వైద్యములో నిపుణత పొందిన
కవిరాజ్
డా॥ డి. హనుమంతరావు
మహంకాళివీధి, ఛుకిందాబాదు. (GOVT REGD)
సలహా ఫీజు 10॥రూ. ✱ ముంగుల భార్ల్ట్ లు ప్రత్యేకం.
సంప్రదించు వేళలు:
ఉదయం 8 నుండి 12 వరకు పగలు 3 నుండి 7 వరకు.
ఆదివారం: ఉదయం 8 నుండి 12 వరకు.
శాస్త్రీయమైన ఆయుర్వేద పద్ధతులతో చికిత్స చేయబడును

సైనిక స్కూలు-కోరుకొండ 1985 ప్రవేశపరీక్షలు
1985 ఫిబ్రవరి 24,25 లలో 6వ తరగతి ప్రవేశపరీక్షలు జరుగును.
క్లాసులు నవంబరు 1 నుండి ప్రారంభం!
బాలుర వయస్సు 1985 జూలై 1వ తేది నాటికి 10-12 సం॥ మధ్య నుండవలెను. రక్షణ శాఖ, సైనిక, మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలకు మరియు షెడ్యూలు కులము, షెడ్యూలు జాతులవారికి ప్రత్యేక రిజర్వేషన్లు కలవు.
కోరుకొండ సైనిక స్కూలుతో సమానముగా ప్రారంభించబడి, చక్కటి హాస్టలు వసతితో పై పరీక్షలకు ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో శిక్షణ నిచ్చుటలో పేరెన్నికగన్న దక్షిణ భారత దేశము నందలి ప్రప్రథమ విద్యాసంస్థ
స్థాపితము: 1962 ఫోన్: 22084
శ్రీవిద్యావిహార్
(ఆదర్శ గురుకుల విద్యాసంస్థ)
లలితానంద నగర్, రింగ్ రోడ్, గుంటూరు-522006
బ్రాంచి: దాసరివారి వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2
నర్సరీ నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీషు తెలుగు మీడియంలో క్లాసులు కలవు.
PRAGATHI




అవమానంతో నా తల వాలి పోయింది.

గుర్నాథం మాట్లాడిన మాటలు అమ్మ విన్నట్టుంది. నా ఒళ్ళు జలదరించింది. మంచికి పోతే చెడు వెంటనే వస్తుందట. ఇదే కాబోలు,భగవంతుడా!

ఆ రాత్రి నిద్ర పట్టలేదు. ఎదురింట్లోంచి అడపా దడపా అరుపులు వినిపిస్తూనే ఉన్నయ్.

×× ×× ××

ఉదయం పది దాటుతోంది సమయం।

మత్తుగా ఆవలించుకుంటూ హాల్లోకి వచ్చేను.

అప్పటిదాకా అమ్మతో ఏదో మాట్లాడుతున్న సుశీల చివాల్న పైకి లేచి పైట సర్దుకుని 'వస్తానండీ' అంటూ బరబరా వెళ్ళిపోయింది.

ఆమె ప్రవర్తన అర్థం కాలేదు.

"చూశావా... నువ్వు రాత్రి వాళ్ళింటి కెళ్ళిన కారణంగా ... అతను ఆమెకీ,నీకూ అక్రమ సంబంధం అంటగట్టి అర్థం లేని అనుమానంతో తెల్లవార్లూ ఆమెను హింసించేట్ట. ఆయన బ్రహ్మదేవుడొచ్చి చెప్పినా వినడు. నా బాధలేవో నేనే పడ్తాను... నాకు వత్తాసు పలికి మీరు తప్పుడు వాళ్ళు కావడం దేనికి? ఇంకెప్పుడూ అలా రావద్దని చెప్పండి అన్చెప్పి వెళ్ళిపోయిందా అమ్మాయి."

అమ్మ నోటి వెంట ఆ మాట వింటోంటే భాస్వరాన్ని గుండెలో ఉడికిస్తున్నట్టయింది.

నా అజ్ఞానానికీ,అనౌచిత్యానికీ నన్ను నేను దూషించుకుని అప్పట్నుంచి ఆ ఇంటి వేపు చూడడం కూడా మానేసేను.

ఎప్పట్లా అర్ధరాత్రి వేళకు ఆక్రందనలు,ఆర్తనాదాలు వినిపిస్తున్నా అవి వినిపించకూడదని ఆ వేళకు టేప్ రికార్డర్ ఆన్ చేసి వాటిని దూరం చేసుకుంటున్నాను.

ఇన్నాళ్ళ ఆక్రందన వేరు.

ఇప్పటి ఆక్రందన వేరు.

ఇన్నాళ్ళ సుశీల ఆక్రందన గుండెని కదిలించడం వరకే చేసేది.

ఇప్పుడు—

గుండెని పిండేసింది.

రక్తనాళాల్ని తెంపేసింది.

పాపం!ఎంత నరకం అనుభవిస్తోందో!

అయిష్టంగా... ఆత్రతగా వరండాలో కొచ్చేను.

వరండాలో లైటు వేసే ఉంది.

సిమెంట్ పిల్లర్ కానుకున్న అమ్మ ఎదురింట్లోకి చూస్తోంది.

వీధిలో చిన్న కలకలం.

కంగారుగా వీధిలోకి చూసేను. గుర్నాథం ఉండే ఇంటి తలుపులు తెరిచే ఉన్నాయి. లోవల లైటు వెలుగుతూనే ఉంది. లోవల్నుంచి హృదయ విదారకంగా ఆమె అరుపులు... పెడబొబ్బలు.

ఏం జరిగింది?

మనసుని నొక్కి పట్టేను.

గుర్నాథం ఇంటింటికీ వెళ్ళి... వారి చేతులు పట్టుకుని మరీ అడుగుతున్నాడు. వాళ్ళు ఈసడించుకుని లోపలికి వెళ్ళి పోతున్నారు.తలుపులు దఢేల్న మూసుకుంటున్నాయి.

"సార్సార్!"

ప్చ్... అతని అభ్యర్థన నెవరూ పట్టించుకోవడం లేదు.

అమ్మకేసి చూసేను. ఆ మొహంలోనూ కొండంత ఉద్వేగం. అయినా రవంతైనా కదలిక లేదు.

వీధి గేటు తోసుకుంటూ సుడిగాలిలా దూసుకొచ్చేడు గుర్నాథం.

అతని కళ్ళ నిండా కన్నీళ్ళు.

మొహం నిండా భయం.

మనిషి నిండా కంగారు.

అతను ఏడవడం ఆ రోజే చూసేను.

"అమ్మా... అమ్మా... మీ కాళ్ళకు దణ్ణం పెడతాను. నా భార్య చావు బతుకుల్లో ఉంది. కాస్తంత హాస్పటల్ దాకా సాయం పట్టండి. దగ్గర్లో ఎక్కడా రిక్షాలు కూడా లేవు." అమ్మ పాదాల మీద పడ్డాడు. "ఎవర్నడిగినా... ఈసడించుకుంటున్నారు. మీ రైనా దయ తలచండి."

"మా వల్ల కాదు. లోగడ మాకు తమరు చేసిన ఘన సత్కారానికే కడుపు నిండిపోయింది. ఇంకెవర్నయినా అడుగు." అమ్మ దూరంగా జరిగింది.

"వీధి వీధంతా తిరిగేనమ్మా... గొంతు పగిలి పోయేట్టు పిలిచినా... వేడుకున్నా ఒక్కరూ..." మిగతా వాక్యాన్ని అతని దుఃఖం పూర్తి చేసింది.

"ఇరుగు పొరుగు వద్ద నువ్వు సంపాదించుకున్న గౌరవ మర్యాదలు అంత ఉన్నతంగా ఉన్నాయి. దానికి మేమేం చెయ్యం? అంతా నువ్వు చేసుకున్నదే. వెళ్ళు- వెళ్ళు...!" అమ్మ నిజంగానే కసురుకుంది.

"సార్... మీరైనా..., నా వేపు చూసేడు గుర్నాథం.

"హరీ... నువ్వు లోనికెళ్ళు." అమ్మ పురమాయింపు.

గుర్నాథం. వరండా మెట్లకేసి తల బాదుకోవడం చూసేక ఇహ ఆగలేక పోయేను. ఒక్క పరుగున గుర్నాథం ఇంట్లోకి చేరుకున్నాను.

గదిలో ఓ పక్కగా ఉంగలు చుట్టుకుపోయి... చావు బతుకుల సంధికాలంతో పోరాడి పోరాడి అలసటగా పడి ఉన్నట్లుంది సుశీల. కురిసి కురిసి వెలిసిన ఏడువు ఆమె చెక్కిళ్ళ నిండా చారికలు కట్టింది.

తరతరాల నిస్సహాయత, యుగ యుగాల పతి సేవానిరతి... నరనరాన సీతా సావిత్రుల కథలు పిడుచ కట్టుకుపోయిన ఆ శరీరంలో రోజు కో అగ్నిపర్వతం చొప్పున మొయ్యడం తప్ప భర్త పెట్టే చిత్రహింసకు ఏ నాడూ పల్లెత్తు మాట అనని ఆ శరీరంలో- జీవిత క్షణాల్ని కన్నీటితో కడిగి శిశిరంలో ఆరేసిన ఆ శరీరంలో - కదలిక లేదు. ఆమె లోని నెలలు నిండని పిండంలో పిన్‌డ్రాప్ సైలెన్స్! ఆమె పక్కన అడ్డంగా పడి ఉన్న విషం సీసా చుట్టూ అంతకన్నా భయంకరమైన నిశ్శబ్దం...!! ★